పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# 69. అల్ హాఖ్ఖ సూరా పరిచయం

ఇది మక్కాలో అవతరించినది. దీనిలో రెండు రుకూలు, 52 ఆయత్‌లు ఉన్నాయి.

ఇది మక్కీ సూరా, మక్కా జీవితపు ఆరంభకాలంలో అవతరించబడినది. అల్ హాఖ్ఖ అంటే అంతిమదినం. దానికి సంబంధించిన అగోచర వార్తలన్నీ ఆ రోజు నిరూపించబడతాయి. స్వయంగా అంతిమదిన ఉనికిని నిరూపించబడుతుంది. దాసుల కర్మలకు ప్రతిఫలం ఆ రోజు తప్పనిసరి అని రుజువు చేయబడుతుంది.

కొందరు వ్యాఖ్యాతలు వ్రాశారు. అరబ్బులు ఎదుటి వాని హృదయంలో ఒక విషయాన్ని తెలుసుకునే ఆసక్తి పుట్టించగోరితే వారు మొదట ఆ విషయాన్ని ముక్తసరిగా ప్రస్తావిస్తారు. తర్వాత దానిని వివరంగా తెలుపుతారు. తద్వారా ముందుగా ప్రస్తావించబడుతున్న విషయం చాలా గొప్ప విషయం అన్న సంగతి అతడి మస్తిష్కంలో నాటుకోవాలి. ఆ తర్వాత దాని భావన అతడి మనో మస్తిష్కాలను హత్తుకు పోయేల దాన్ని వివరంగా ప్రస్తావించాలి. ఇక్కడ కూడా ఖియామత్ ప్రస్తావన ముందు ముక్తసరిగా ఆ తర్వాత సవివరంగా వచ్చింది ఈ లక్ష్యం కోసమే.

"అల్ ఖారిఅ" కూడా ప్రళయదినం పేరే. అది తన భయంకరమయిన సంఘటనల ద్వారా ప్రజల్ని అల్లకల్లోల పరుస్తుంది. గడగడలాడిస్తుంది. కొందరు వ్యాఖ్యాతల దృష్టిలో ఖారిఅ అంటే దివ్య ఖుర్ఆన్. అందువల్ల దైవప్రవక్త (స) దీని ఆయత్‌లు చదివి ప్రజలను భయపెట్టేవారు. వారి ఏమరుపాటుకు వారిని కుదిపివేసేవారు.

తిరస్కారులు, ఖురైష్‌ల వలెనే సమూద్ జాతి, ఆద్ జాతి వారు కూడ ప్రళయదినాన్ని ధిక్కరించారు. సమూద్ జాతి ఒక పెద్ద కేకతో నాశనం చేయబడ్డారు. ఈ జాతి వారు సిరియా మరియు హిజాజ్‌ల మధ్య హజజ్ అనే పేరుగల ప్రాంతంలో నివసించారు. అది ఇప్పుడు మద్‌యనె సాలిహ్ పేరుతో పిలువబడుతోంది. సౌదీ అరేబియా పట్టణం "అల్‌అలా"కు కేవలం కొన్ని మైళ్ళ దూరంలో ఉంది. ఆద్ జాతి తీవ్రమయిన తుఫాను ద్వారా నాశనం చెయ్యబడింది. వీరు అమ్మాన్ మరియు హజర్ మౌతె (యమన్) మధ్యగల ఎడారి ప్రాంతం "అహ్ఖాఫ్"లో నివసించారు. (తయసీరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్, 1631వ పేజీ) నిశ్చయంగా జరుగనున్నది.

https://teluguislam.net/quran/

## 69. అల్ హాఖ్ఖ

**ఆయత్‌లు : 52** **అవతరణ : మక్కాలో**

*పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో*

(1) నిశ్చయంగా జరిగేది (2) ఆ నిశ్చయంగా జరిగేది ఏమిటి (3) నిశ్చయంగా జరిగేదేమిటో, దాని గురించి నీకేమి తెలుసు (4) సమూద్, ఆద్ (జాతులు) అకస్మాత్తుగా తట్టే యాతనను ధిక్కరించారు.

(5) సమూద్ జాతి వారు ఒక భయంకరమయిన పిడుగుపాటుకు నాశనం అయ్యారు. (6) ఇక ఆద్ జాతివారు అయితే ఒక పెను తుఫానుకు నాశనం అయ్యారు. (7) అల్లాహ్ ఆ శిక్షను ఎడతెగకుండా ఏడు రాత్రులు, ఎనిమిది పగళ్ళు వారిపై కొనసాగించాడు. నీవు అక్కడ వుండి ఉంటే చూసేవాడివి. నరకబడిన ఖర్జూరపు మొద్దుల వలె చెల్లాచెదురుగా పడి ఉన్నారు. (9) ఫిరౌన్ మరియు అతనికి పూర్వం గతించినవారు, తిరగబడిపోయిన బస్తీల వారు పెద్ద నేరానికి పాల్పడ్డారు. (10) వారు తమ ప్రభువు పంపిన ప్రవక్తల పట్ల అవిధేయత చూపారు. అందువల్ల అల్లాహ్ వారిని కఠిన శిక్షగా పట్టుకున్నాడు. (11) తుఫాను వచ్చి నీరు బాగా వచ్చినప్పుడు మేము మిమ్మల్ని నావలో ఎక్కించాము. (12) తద్వారా అది మీకొక జ్ఞాపికగా చేయాలని మరియు గుర్తుంచుకునే చెవులు దానిని గుర్తుంచుకోవాలని.

آيَاتُهَا 52 ۞ سُورَةُ الْحَاقَّةِ 69 مَكِّيَّةٌ ۞ رُكُوعَاتُهَا 2

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

الْحَاقَّةُ ﴿1﴾

مَا الْحَاقَّةُ ﴿2﴾

وَمَا أَدْرَاكَ مَا الْحَاقَّةُ ﴿3﴾

كَذَّبَتْ ثَمُودُ وَعَادٌ بِالْقَارِعَةِ ﴿4﴾

فَأَمَّا ثَمُودُ فَأُهْلِكُوا بِالطَّاغِيَةِ ﴿5﴾

وَأَمَّا عَادٌ فَأُهْلِكُوا بِرِيحٍ صَرْصَرٍ عَاتِيَةٍ ﴿6﴾

سَخَّرَهَا عَلَيْهِمْ سَبْعَ لَيَالٍ وَثَمَانِيَةَ أَيَّامٍ
حُسُومًا فَتَرَى الْقَوْمَ فِيهَا صَرْعَىٰ كَأَنَّهُمْ أَعْجَازُ
نَخْلٍ خَاوِيَةٍ ﴿7﴾

فَهَلْ تَرَىٰ لَهُمْ مِنْ بَاقِيَةٍ ﴿8﴾

وَجَاءَ فِرْعَوْنُ وَمَنْ قَبْلَهُ وَالْمُؤْتَفِكَاتُ بِالْخَاطِئَةِ ﴿9﴾

فَعَصَوْا رَسُولَ رَبِّهِمْ فَأَخَذَهُمْ أَخْذَةً رَابِيَةً ﴿10﴾

إِنَّا لَمَّا طَغَى الْمَاءُ حَمَلْنَاكُمْ فِي الْجَارِيَةِ ﴿11﴾

لِنَجْعَلَهَا لَكُمْ تَذْكِرَةً وَتَعِيَهَا أُذُنٌ وَاعِيَةٌ ﴿12﴾

1 – 12 వాక్యాలు

ఈ ఆయత్‌ల ఉద్దేశ్యం ప్రళయ దిన బీభత్సం, శిక్షను గురించి భయం పుట్టించడం. ప్రజలు మేల్కొల్పబడి శిక్షా బహుమానాలను విశ్వసించసాగాలి. ప్రజలారా! ప్రళయదినాన్ని మీరు తిరస్కరించకండి. అది తప్పక వచ్చి తీరుతుంది. ప్రళయదినాన్నీ, ప్రవక్తనూ తిరస్కరించిన వారు ఎంతో బాధాకరమయిన గుణపాఠంతో కూడిన శిక్షతో నాశనం చెయ్యబడ్డారు. మీ పర్యవసానం కూడ ఆ విధంగానే అవుతుందేమో జాగ్రత్త! అరబ్ జాతి పరమ అజ్ఞానంతో, మూర్ఖంగా ప్రవర్తించింది. పరలోకం, పరలోకం పట్ల తీవ్ర ఏమరుపాటుకు గురయిన జాతి, నిర్లక్ష్య వైఖరి గల జాతి

| | |
|---|---|
| (13) తిరిగి మరొకసారి శంఖం ఊదబడినప్పుడు (14) భూమిని, పర్వతాలను ఎత్తి ఒక దెబ్బతో నుజ్జునుజ్జు చేసివేయడం జరుగుతుంది. (15) ఆ రోజు నిశ్చయంగా జరుగబోయేది (ప్రళయం) సంభవిస్తుంది. (16) ఆకాశం బ్రద్దలవుతుంది. దాని బంధనాలు వదులు అయిపోతాయి. (17) మరియు దైవదూతలు దాని అంచులపై దిగి వస్తారు. మీ ప్రభువు పీఠాన్ని (అర్ష్) ఆ రోజు 8 మంది దూతలు ఎత్తుకుంటారు. (18) ఆ రోజు మీరంతా ప్రజల ముందు నిలుపబడతారు. మీ రహస్యమేదీ దాచబడదు. (19) అప్పుడు తన కర్మల పత్రాన్ని కుడిచేతికి ఇవ్వబడిన వాడు అంటాడు. "చూడండి, నా కర్మల పత్రాన్ని చదవండి. (20) నా లెక్కలు చూపవలసి వస్తుందని నేను నమ్మేవాడిని. (21) ఇక అతడు పసందయిన సుఖభోగాలలో ఉంటాడు (22) వైభవోపేతమయిన స్వర్గంలో. (23) దాని పండ్ల గుత్తులు వ్రేలాడుతూ ఉంటాయి. (24) గడచిన జీవితంలో నీవు చేసిన కర్మలకు ఫలితంగా హాయిగా తిను, త్రాగు అని చెప్పబడుతుంది. | فَإِذَا نُفِخَ فِي الصُّورِ نَفْخَةٌ وَاحِدَةٌ ﴿13﴾ وَحُمِلَتِ الْأَرْضُ وَالْجِبَالُ فَدُكَّتَا دَكَّةً وَاحِدَةً ﴿14﴾ فَيَوْمَئِذٍ وَقَعَتِ الْوَاقِعَةُ ﴿15﴾ وَانشَقَّتِ السَّمَاءُ فَهِيَ يَوْمَئِذٍ وَاهِيَةٌ ﴿16﴾ وَالْمَلَكُ عَلَىٰ أَرْجَائِهَا ۚ وَيَحْمِلُ عَرْشَ رَبِّكَ فَوْقَهُمْ يَوْمَئِذٍ ثَمَانِيَةٌ ﴿17﴾ يَوْمَئِذٍ تُعْرَضُونَ لَا تَخْفَىٰ مِنكُمْ خَافِيَةٌ ﴿18﴾ فَأَمَّا مَنْ أُوتِيَ كِتَابَهُ بِيَمِينِهِ فَيَقُولُ هَاؤُمُ اقْرَءُوا كِتَابِيَهْ ﴿19﴾ إِنِّي ظَنَنتُ أَنِّي مُلَاقٍ حِسَابِيَهْ ﴿20﴾ فَهُوَ فِي عِيشَةٍ رَّاضِيَةٍ ﴿21﴾ فِي جَنَّةٍ عَالِيَةٍ ﴿22﴾ قُطُوفُهَا دَانِيَةٌ ﴿23﴾ كُلُوا وَاشْرَبُوا هَنِيئًا بِمَا أَسْلَفْتُمْ فِي الْأَيَّامِ الْخَالِيَةِ ﴿24﴾ |

అది. ప్రళయదినం గురించి పదే పదే నిరంతరం ప్రస్తావించడం అవసరం అయింది. వారిలో భయం పుట్టుకు రావాలి. ఒక జాతిని సజీవం, చైతన్యవంతం చేసి ఆచరణకు పురిగొల్పాలంటే భయం అవసరం. భయం లేకుండా ఒక జాతి సంస్కరణ సాధ్యం కాదు.

13 - 24 వాక్యాలు

సహీహ్ హదీసుల ద్వారా తెలుస్తోంది. అందరికన్నా ముందు అల్లాహ్ మాత్రమే ఉన్నాడు. మిగిలినదంతా శూన్యం. తర్వాత ఒక సమయం వచ్చింది. దైవపీఠం నీటిపై ఉంది. ఆయన పీఠం ఎంత పెద్దదంటే అది భూమి ఆకాశాలను ఆవరించి ఉంది. మరి దాన్ని ప్రళయదినం నాడు ఎత్తుకునే దైవదూతలు ఎక్కడ నిలబడతారు? ఈ విషయాలన్నింటి గురించి మీరు హైరానా పడనవసరం లేదు. హైరానాపడినా ఏమీ ప్రయోజనం లేదు. మీ మేధకు అంత స్తోమత లేదు. మనం కేవలం అల్లాహ్ తెలిపిన విషయాన్ని విశ్వసిస్తున్నాం. దానిలో హెచ్చుతగ్గులు చేయవలసిన అవసరం లేదు. ఎటువంటి అర్థాన్ని కల్పించవలసిన పనీ లేదు.

హజ్రత్ అబూజర్ (రజి) తెలియజేస్తున్నారు : "నేను దైవప్రవక్త (స) ను అడిగాను. దైవప్రవక్తా! మన ప్రభువయిన దైవం ప్రాణుల్ని పుట్టించకముందు ఏమి ఉండేది?" అని. ఆయన సల్లం సెలవిచ్చారు, "అమా" దాని

وَاَمَّا مَنۡ اُوۡتِىَ كِتٰبَهٗ بِشِمَالِهٖ ۙ فَيَقُوۡلُ يٰلَيۡتَنِىۡ
لَمۡ اُوۡتَ كِتٰبِيَهۡ ۚ ﴿25﴾
وَلَمۡ اَدۡرِ مَا حِسَابِيَهۡ ۚ ﴿26﴾
يٰلَيۡتَهَا كَانَتِ الۡقَاضِيَةَ ۚ ﴿27﴾
مَاۤ اَغۡنٰى عَنِّىۡ مَالِيَهۡ ۚ ﴿28﴾
هَلَكَ عَنِّىۡ سُلۡطٰنِيَهۡ ۚ ﴿29﴾
خُذُوۡهُ فَغُلُّوۡهُ ۙ ﴿30﴾
ثُمَّ الۡجَحِيۡمَ صَلُّوۡهُ ۙ ﴿31﴾
ثُمَّ فِىۡ سِلۡسِلَةٍ ذَرۡعُهَا سَبۡعُوۡنَ ذِرَاعًا فَاسۡلُكُوۡهُ ؕ ﴿32﴾
اِنَّهٗ كَانَ لَا يُؤۡمِنُ بِاللّٰهِ الۡعَظِيۡمِ ۙ ﴿33﴾
وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ الۡمِسۡكِيۡنِ ؕ ﴿34﴾
فَلَيۡسَ لَهُ الۡيَوۡمَ هٰهُنَا حَمِيۡمٌ ۙ ﴿35﴾
وَّلَا طَعَامٌ اِلَّا مِنۡ غِسۡلِيۡنٍ ۙ ﴿36﴾
لَّا يَاۡكُلُهٗۤ اِلَّا الۡخٰطِئُوۡنَ ﴿37﴾ ع 1 37 5

(25) కర్మల పత్రాన్ని ఎడమ చేతికి ఇవ్వబడినవాడు, "అయ్యో! నా కర్మల పత్రం ఇవ్వకపోయినా బాగుండేది" అంటాడు. (26) నా లెక్క ఏమిటో నాకు తెలియకపోతే బావుండు. (27) నా మరణం నా తీర్పు చెప్పేస్తే బాగుండేది. అంటే తిరిగి బ్రతికింపబడక పోయేవాణ్ణి. (28) ఈనాడు నా ధనం నాకు పనికి రాకుండాపోయింది.

(29) అయ్యో! నా రాజ్యం నాకు దక్కకుండా పోయింది (అంటాడు). (30) అతడ్ని పట్టుకోండి. మెడలో ఇనుప గొలుసు వేయండి (అని) ఆజ్ఞాపించబడుతుంది. (31) తర్వాత అతడ్ని నరకాగ్నిలోకి నెట్టండి.

(32) ఇంకా అతడ్ని 70 గజాల పొడవయిన సంకెలలో బంధించండి. (33) ఈ వ్యక్తి అల్లాహ్‌ను విశ్వసించేవాడూ కాదు. (34) దీనుడి (నిరుపేద)కి అన్నం పెట్టమని ప్రోత్సహించేవాడూ కాదు

(35) కాబట్టి ఇక్కడ కూడా అతని పట్ల జాలి చూపేవాడూ ఎవరూ లేరు. (36) అతడి కోసం చీము తప్ప మరే ఆహారమూ లేదు. (37) దానిని పాపులు తప్ప మరెవరూ తినరు.

క్రిందా ఏమీ లేదు. దానిపైనా ఏమీ లేదు. అపుడు ఆయన తన పీఠాన్ని నీటిపై సృష్టించాడు. ఉల్లేఖకుడు తెలియజేస్తున్నారు, "అమా" అంటే అర్థం దానితో పాటు మరే వస్తువూ లేదు. (అహ్మద్, తిర్మిజి)

ఆయన (స) సెలవిచ్చారని ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) అంటున్నారు, అల్లాహ్ ఉన్నాడు, అంతకుముందు ఏదీ లేదు. ఆయన పీఠం నీటిపై ఉంది. ఆయన ప్రతి దానినీ (లౌహె మహెఫూజ్‌పై) సురక్షితమైన చోట వ్రాసి ఉంచాడు. తర్వాత ఆయన భూమీ ఆకాశాలను సృష్టించాడు. (బుఖారీ)

కుడి చేతిలో కర్మల పత్రం లభించడం అంటే దైవ దర్బారులో విముక్తి పొందాడు. దైవ కారుణ్యానికి అర్హుడు అయ్యాడు. అతడు సంతోషంగా తన రిజల్టును చూపిస్తాడు.

అల్లాహ్ మన ప్రభువు, సృష్టికర్త, యజమాని ఆయనే. మనకు ఎన్నో వరాలను ఆయనే ఇచ్చాడు. అనేక యోగ్యతలను ఇచ్చాడు. మరి ఇచ్చేవాడు మా యోగ్యతలను ఎలా ఉపయోగించావు? కృతజ్ఞత చూపావా? లేక తిరస్కరించావా? జీవితాన్ని విధేయతలో గడిపావా? అవిధేయతలో గడిపావా? లెక్క చూపు అని అడుగడా? అల్లాహ్ ఎదుట లెక్క చూపవలసి ఉంది. బాధ్యతాయుతంగా జీవితం గడిపిన వ్యక్తి తప్పక మంచి పనులు చేస్తాడు. అల్లాహ్‌ను సంతోషపరుస్తాడు. అల్లాహ్ అతనిని స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు.

| | |
|---|---|
| (38) లేదు. మీరు చూస్తున్న వాటిపై ప్రమాణం చేస్తున్నాము. (39) ఇంకా మీరు చూడని వాటిపై కూడా (40) ఈ ఖుర్ఆన్ ఒక మహనీయ ప్రవక్త తెచ్చిన సందేశం. (41) ఏ కవి చెప్పిన మాటా కాదు. కాని మీరు విశ్వసించేది చాలా తక్కువ. (42) ఇంకా ఇది ఏ జ్యోతిష్యుని మాటా కాదు. మీరు హితబోధ గ్రహించేది చాలా తక్కువ.<br>(43) ఇది సకల లోకాల ప్రభువు తరఫు నుండి అవతరింపజేయబడింది. | فَلَآ أُقْسِمُ بِمَا تُبْصِرُونَ ﴿38﴾<br>وَمَا لَا تُبْصِرُونَ ﴿39﴾<br>إِنَّهُۥ لَقَوْلُ رَسُولٍ كَرِيمٍ ﴿40﴾<br>وَمَا هُوَ بِقَوْلِ شَاعِرٍ ۚ قَلِيلًا مَّا تُؤْمِنُونَ ﴿41﴾<br>وَلَا بِقَوْلِ كَاهِنٍ ۚ قَلِيلًا مَّا تَذَكَّرُونَ ﴿42﴾<br>تَنزِيلٌ مِّن رَّبِّ ٱلْعَٰلَمِينَ ﴿43﴾ |

25 – 37 వాక్యాలు

స్వర్గంలో వేర్వేరు తరగతులు ఉంటాయి. ప్రతి తరగతికి మధ్య ఎంతో దూరం ఉంటుంది. ముజాహిద్‌ల గురించి దైవప్రవక్త (స) సెలవిచ్చారు : "స్వర్గంలో వంద తరగతులున్నాయి. అవి దైవ మార్గంలో జిహాద్ చేసిన వారికోసం సిద్ధం చెయ్యబడ్డాయి. రెండు తరగతుల మధ్య భూమ్యాకాశాలంత దూరం ఉంటుంది." (సహీహ్ ముస్లిం, కితాబుల్ అమారహ్, సహీహ్ బుఖారీ కితాబుల్ జిహాద్)

అరబ్బులు, తిరస్కారం మరియు పరలోకం పట్ల ఏమరుపాటు కారణంగా ఎంతో కఠిన హృదయులు, జాలి లేనివారు అయిపోయారు. పేదలు, నిరాధారులు, అనాథల కోసం వారి హృదయాలలో ఆవగింజంత అయినా చోటు లేదు. అల్లాహ్ వారికి గట్టి వార్నింగ్ ఇచ్చాడు. వారు నరకంలో అగ్నిలో మాడ్చబడుతూ ఏడుస్తూ, బ్రతిమాలుతూ ఉన్నప్పుడు వారిపై ఎవరూ జాలి చూపరు. ఎందుకంటే ప్రపంచంలో వారు ఏ నిరుపేదకూ అన్నం పెట్టలేదు. ఏ అనాథపట్ల కూడా జాలి చూపలేదు. నిరాశ్రయులయిన వారికి వారు ఆశ్రయం ఇవ్వలేదు. సిరిసంపదల పూజారులు, హోదాలను కోరుకునేవారు. మానవత్వం పట్ల వారికి ఏమాత్రం గౌరవం లేదు. ఈ నరకం, దాని శిక్ష ఇటువంటి రాతి గుండె కలవారి కోసమే ఉన్నాయి. ఈ ఆయత్‌ల ద్వారా అల్లాహ్ ప్రజలలో ప్రేమాభిమానాలు జనింపజేయగోరుతున్నాడు. తద్వారా ఒక మనిషిపై మరో మనిషి జాలి చూపాలని.

38 – 43 వాక్యాలు

ఈ దివ్య ఖుర్ఆన్ ఎవరైనా కవి, జ్యోతిష్యుని వాక్కు కాదు. సకల లోకాల ప్రభువు వాక్కు. గౌరవనీయుడయిన దైవప్రవక్త దానిని మీ ఎదుటకు దైవవాణిగా సమర్పిస్తున్నాడు. ఇందుకోసం సృష్టిలోని అన్ని వస్తువులపై ప్రమాణం చేయబడుతూ ఉంది. కాబట్టి మనిషి ఈ విషయాలలో శ్రద్ధచూపాలి. ఖుర్ఆన్‌ను గౌరవించాలి. ముస్నద్ అహ్మద్‌లో హజ్రత్ ఉమర్ (రజి) ఉల్లేఖనం ఇలా ఉంది : ఇస్లాం స్వీకరించక ముందు ఒక రోజు నేను దైవప్రవక్తను సతాయించడానికి ఇంటి నుండి బయలుదేరాను. ఆయన నాకంటే ముందు మస్జిదె హరాం అంటే కాబాలో ప్రవేశించి ఉన్నారు. నేను చేరేసరికి ఆయన నమాజులో సూరయె హాఖ్ఖ పఠిస్తున్నారు. నేను ఆయన వెనుక నిలబడ్డాను. ఆయన పఠిస్తున్నది వినసాగాను. ఖుర్ఆన్ వంటి గొప్పవాణిని విని ఆశ్చర్యపోతున్నాను.

అకస్మాత్తుగా, ఖురైషులు చెపుతున్నట్లుగా ఈ మనిషి తప్పకుండా కవి అయి ఉంటాడు అని మనసుకు తట్టింది. వెంటనే దైవప్రవక్త నోటి నుండి ఈ పదాలు వెలువడ్డాయి : "ఇది దైవప్రవక్త వాక్కు. ఏ కవి యొక్క వాక్కా

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ﴿44﴾
لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ﴿45﴾
ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ﴿46﴾
فَمَا مِنكُم مِّنْ أَحَدٍ عَنْهُ حَاجِزِينَ ﴿47﴾
وَإِنَّهُ لَتَذْكِرَةٌ لِّلْمُتَّقِينَ ﴿48﴾
وَإِنَّا لَنَعْلَمُ أَنَّ مِنكُم مُّكَذِّبِينَ ﴿49﴾
وَإِنَّهُ لَحَسْرَةٌ عَلَى الْكَافِرِينَ ﴿50﴾
وَإِنَّهُ لَحَقُّ الْيَقِينِ ﴿51﴾
فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيمِ ﴿52﴾ ع 2 15 6

(44) ఇంకా ఈ ప్రవక్త (స) గనుక ఏదయినా అబద్ధాన్ని కల్పించి మాకు ఆపాదిస్తే (45) మేమతని కుడి చేయిని పట్టుకుంటాము. (46) అతని మెడ నరాన్ని కోసివేస్తాము. (47) ఇక మమ్మల్ని ఈ పని నుండి ఆపేవాడు మీలో ఎవరూ ఉండరు.

(48) మరియు ఈ ఖుర్‌ఆన్ భయపడేవారికి హితబోధ. (49) ఇంకా మీలో కొందరు దానిని ధిక్కరించేవారన్న విషయం మాకు తెలుసు. (50) అటువంటి అవిశ్వాసులకు నిస్సందేహంగా ఇది దుఃఖకారకం. (51) నిస్సందేహంగా ఇది సత్యం, ఖచ్చితమయిన విషయం. (52) కనుక మీరు మీ గొప్ప ప్రభువు నామం యొక్క పవిత్రతను ప్రకటించండి.

కాదు.” ఒకవేళ ఇతడు కవి కాకపోతే తప్పకుండా జ్యోతిష్యుడు అయి ఉంటాడు అని నేను మనసులో అనుకున్నాను. తిరిగి అప్పుడే దైవప్రవక్త (స) నోటి నుండి ఈ పదాలు వెలువడ్డాయి, “ఇంకా ఇది ఏ జ్యోతిష్యుని వాక్కూ కాదు. మీరు చాలా తక్కువ ఆలోచిస్తారు. ఇదైతే సకల లోకాల ప్రభువు తరపు నుండి అవతరించబడింది.” ఇది విన్న తర్వాత నా మనస్సుపై అనిర్వచనీయమైన ప్రభావం పడింది.”

హ|జ్రత్ ఉమర్ (రజి) గారి ఈ ఉల్లేఖనం ద్వారా ఈ సూరా ఆయన ఇస్లాం స్వీకరించకముందే అవతరించబడిందని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సంఘటన జరిగిన కొంతకాలం వరకూ ఆయన విశ్వాసం ప్రకటించలేదు. ఇటువంటి సంఘటనలే ఆయన్ని ఇస్లాం పట్ల ప్రభావితం చేస్తూ వచ్చాయి. చివరికి ఆయన సోదరి ఇంట్లోనే ఆయన హృదయంపై చివరి దెబ్బపడింది. దానితో మూసుకుపోయి ఉన్న ఆయన హృదయ కవాటాలు తెరుచుకున్నాయి. ఆయన కలిమా పఠించి ముస్లిం అయ్యారు.

44 – 47 వాక్యాలు

చెప్పదలచుకున్న అసలు విషయం ఏమంటే దైవప్రవక్త (స)కు తన తరఫు నుండి వహీ (దైవ సందేశం)లో ఏమయినా హెచ్చుతగ్గులు చేసే అధికారం లేదు. ఒకవేళ ఆయన అలా చేసినట్లయితే మేము ఆయనను కఠినంగా శిక్షిస్తాము అన్నదే. కాని ఈ విషయాన్ని ఈ ధోరణిలో చెప్పడం జరిగింది. దానివల్ల కళ్ళెదుట ఈ దృశ్యం మెదులుతుంది. ఒక బాదుషాచే నియమింపబడిన అధికారి బాదుషా పేరుతో ఏదయినా మోసం చేసినట్లయితే బాదుషా అతడి చేయి పట్టుకుని అతడి తల తీయించేస్తాడు. కాబట్టి దైవప్రవక్త (స) తన తరఫున ఏ మాటా చెప్పడు. వచ్చిన వహీని యథాతథంగా వినిపిస్తాడు.

48 – 52 వాక్యాలు

ఖుర్‌ఆన్ పేర్కొంటున్న అంతిమ దినం రానున్నది అనే ఈ విషయం తప్పనిసరిగా జరిగి తీరుతుంది. పరలోక శిక్ష నుండి తప్పించుకోగోరేవారు, ఖుర్‌ఆన్ మాట వింటారు. నరక బాధ నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తారు. ఇంకా ఖుర్‌ఆన్ మాటను తప్పుగా, అబద్ధంగా భావించిన వారు పరలోకం పట్ల ఏమరుపాటుకు గురిఅవుతారు. పరలోక దినం వచ్చిన తరువాత నరకాన్ని, దాని యాతననూ తమ కళ్ళారా చూసి, అవిశ్వాసులు విచారిస్తారు. ఖుర్‌ఆన్‌ను విశ్వసించక, పరలోకం కోసం తయారీ చేయక తాము పెద్ద తప్పు చేశామని చింతిస్తారు. పరలోక దినం నాడు విచారించి ప్రయోజనం లేదు కదా!